క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: నియోజకవర్గంలోని ఇద్దరికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అందిన రూ.8.20 లక్షల చెక్కులను ఎమ్మెల్యే వెంకటేగౌడ శనివారం పంపిణీ చేశారు. వీకోట మండలం హనుమేపల్లికి చెందిన జాకీర్‌ఖాన్, గంగవరం మండలం కీలపల్లికి చెందిన ఆనంద్‌కుమార్‌లకు అందజేశారు.

ముమ్మరంగా బైపాస్ సర్వే పనులు


బైరెడ్డిపల్లెలో సర్వే చేస్తున్న అధికారులు

బైరెడ్డిపల్లి: పలమనేరు–కుప్పం జాతీయ రహదారిలోని బైరెడ్డిపల్లె బైపాస్ సర్వే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. బైరెడ్డిపల్లెలో ట్రాఫిక్ అధికంగా ఉన్నందున రహదారి విస్తరణ చేస్తే వందలాది గృహాలు కోల్పోతాయని అధికారులు బైపాస్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో సర్వే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రెండు రోజుల క్రితం జాయింట్ కలెక్టర్ రైతులతో సంప్రదింపులు జరిపిన విషయం తెలిసిందే. రైతులకు న్యాయం చేస్తామని, నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

కనుల పండువగా కల్యాణోత్సవం


కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు

సదుం: మండలంలోని శ్రీవారిపాదక్షేత్రంలో రెండో వార్షికోత్సవ వేడుకల సందర్భంగా శనివారం స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేకాలంకారం చేశారు. మధ్యాహ్నం శ్రీవారి కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. సాయంత్రం ఉత్సవమూర్తులను మేళతాళాలతో ఊరేగించారు. భక్తులకు అన్నదానం చేశారు.

తాగునీటి సమస్యపై ధర్నా


నెల్లిపట్ల రహదారిపై ధర్నా చేస్తున్న మహిళలు

బైరెడ్డిపల్లి: మండలంలోని నెల్లిపట్లలో 10 రోజులుగా తాగునీటి సమస్య నెలకొన్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు శనివారం రహదారిపై ధర్నా చేశారు. బోరు మోటారు మరమ్మతులకు గురికావడంతో తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. పోలీసులు నెల్లిపట్ల సచివాలయ సిబ్బందితో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపడంతో ధర్నా విరమించారు.

రాజనాల బండలో ప్రత్యేక పూజలు


అలంకారంలో వీరాంజనేయస్వామి

చౌడేపల్లి: శ్రావణ మాసం మూడో శనివారాన్ని పురస్కరించుకుని రాజనాలబండలోని శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం


నగదు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ సుధీర్

కుప్పంరూరల్: కుప్పం పట్టణానికి చెందిన శాంతి (65) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని మున్సిపల్ చైర్మన్ సుధీర్‌కు తెలిపారు. దీంతో శనివారం మృతురాలి కుమార్తె మనోరంజనికి రూ.10 వేల నగదు అందజేశారు.



పలమనేరులో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, గుడుపల్లె: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ భరత్


చౌడేపల్లి: పెద్దకొండామర్రిలో..


పెద్దపంజాణిలో..

మదినిండా వైఎస్సార్

- వాడవాడలా వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి
- నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు
- అన్నదానం, సేవా కార్యక్రమాలు
- రాజన్న సేవలను కొనియాడిన నేతలు

పలమనేరు: పేదల గుండెల్లో కొలువైన దేవుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చిరంజీవిగా నిలిచిపోయారన్నారు. ఆయన హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకున్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర, ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, నాయకులు జాఫర్, మురళీకృష్ణ, చెంగారెడ్డి, రాజారెడ్డి, కౌన్సిలర్లు సల్మాశ్యాం, కమాల్, రహీంఖాన్, శ్యామ్, నాగరాజ్, రమేష్‌రెడ్డి, రాజేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు మరువలేనివి

కుప్పం: వైఎస్సార్ సేవలు మరువలేనివని చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ అన్నారు. కుప్పం బస్టాండ్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రుణమాఫీ వంటి పథకాలు తీసుకొచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన జనం గుండెల్లో బతికే ఉన్నారని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ సుధీర్, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, హెచ్‌ఎం మురుగేష్ ఉన్నారు.


బైరెడ్డిపల్లెలో.. నివాళులర్పిస్తున్న డీసీసీబీ చైర్‌పర్సన్ మొగసాల రెడ్డెమ్మ

రాజన్న ఆశయాలను అమలు చేద్దాం

పుంగనూరు: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దామని రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము అన్నారు. పట్టణంలోని బస్టాండ్, సుగాలిమిట్టలోని రాజన్న విగ్రహాలకు నివాళులర్పించారు. కౌన్సిలర్లు కిజర్‌ఖాన్, నరసింహులు, సాజిదాబేగం, భారతి, కమలమ్మ, మనోహర్, కాళిదాసు, రేష్మా, నటరాజ, రాఘవేంద్ర పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: డీసీసీబీ చైర్‌పర్సన్ మొగసాల రెడ్డెమ్మ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ సభ్యుడు కేశవులు, బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రూప, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

శాంతిపురం: మండలంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీలు పట్టాభి, సరస్వతి, పెద్దన్న, కృష్ణమూర్తి, సుకుమార్ వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.


వి.కోట: ఆస్పత్రిలో బాలింతలకు పండ్లు పంపిణీ

రొంపిచెర్ల: ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, ఎంపీడీఓ రాజేంద్ర వైఎస్సార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

సదుం: స్థానిక బస్టాండులోని విగ్రహానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప నివాళులు అర్పించారు.


శాంతిపురం: శివరామపురంలో..


కల్లూరులో..

సోమల: మండలంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, ఎంపీపీ ఈశ్వరయ్య, నాయకులు గంగాధరం, నాగభూషణం రెడ్డి, శీలం బాస్కర్ పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. అన్నదానం చేశారు. ఎంపీపీ రెడ్డెప్ప, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, తమ్మిరెడ్డి, రహంతుల్లా, శంకరప్ప పాల్గొన్నారు.

గంగవరం: స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరమణ, పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ప్రహ్లాద, చంద్రప్ప, రాధాక్రిష్ణ, ఆనంద పాల్గొన్నారు.

రామకుప్పం: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, చంద్రారెడ్డి, జయప్ప పాల్గొన్నారు.

గుడుపల్లె: పాగురుపల్లె క్రాస్ వద్దనున్న వైఎస్సార్ స్మారక చిహ్నం వద్ద ఎమ్మెల్సీ భరత్, ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

చౌడేపల్లి: బస్టాండ్‌లోని వైఎస్సార్ కాంస్య విగ్రహానికి సర్పంచ్‌లు వరుణ్, పెద్దకొండామర్రిలో సర్పంచ్ జయసుధమ్మ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎంపీపీ రామమూర్తి, మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి పుష్పాంజలి ఘటించారు.

పులిచెర్ల(కల్లూరు): మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ మురళీధర్, ఎస్ఎస్ రెడ్డి ప్రకాష్, నాథమునిరెడ్డి పాల్గొన్నారు.

వి.కోట: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలగురునాథ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ తమీమ్‌ఖాన్, నాయకులు బాలగురునాథ్, ధవనంభక్త ఆంజనేయులు, పూలనాగ, రమేష్ పాల్గొన్నారు.


గంగవరంలో..


రామకుప్పంలో..






పలమనేరు ఆర్టీసీ డిపోలో అన్నదానం, పుంగనూరులో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, కొండవీటి నాగభూషణం, రొంపిచెర్లలో.., సదుం: నివాళులర్పిస్తున్న నాయకులు, సోమలలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి

అర్హులందరికీ పింఛన్లు మంజూరు

పలమనేరు: మున్సిపాలిటీ పరిధిలో సాంకేతిక కారణాలతో పింఛన్ రద్దయి మళ్లీ దరఖాస్తు చేసుకున్న 161 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. వీటిని ఆయా సచివాలయాల్లో కౌన్సిలర్లు, నాయకులు శనివారం పంపిణీ చేశారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర, పార్టీ పట్టణ కన్వీనర్ జాఫర్ తెలిపారు. వైస్ చైర్మన్ కిరణ్, కౌన్సిలర్లు నయాజ్, రాజేష్, రమేష్‌రెడ్డి, హయాత్ పాల్గొన్నారు.


పలమనేరులో పింఛన్ అందజేస్తున్న చైర్‌పర్సన్

పులిచెర్ల(కల్లూరు): దిగువ పోకలవారిపల్లె సచివాలయం పరిధిలోని అయ్యావాండ్లపల్లె, దిగువపోకలవారిపల్లెలో కొత్తగా పింఛన్ మంజూరైన వారికి ఎంపీటీసీ సభ్యుడు పోకల చంద్ర పంపిణీ చేశారు.

గంగవరం: కీలపట్ల గ్రామంలో డయాలసిస్ చేసుకుంటున్న మోహనకు ప్రభుత్వం రూ.10 వేల పింఛన్ మంజూరు చేసింది. నాయకులు రఘునాథరెడ్డి, చంద్రబాబు చేతుల మీదుగా నగదు అందజేశారు.

సదుం: సంక్షేమ పథకాలకు అర్హతే ప్రామాణికమని ఎంపీపీ ఎల్లప్ప తెలిపారు. మండలంలో మంజూరు అయిన నూతన పింఛన్లను ఎంపీడీఓ కార్యాలయంలో పంపిణీ చేశారు. మండలానికి 329 పింఛన్లు మంజూరు అయినట్లు ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, సర్పంచ్‌లు నారాయణరెడ్డి, హనుమంతరెడ్డి, ఎల్లప్ప పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ లైట్లు పంపిణీ

సోమల: మండలంలోని చిరు వ్యాపారులకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి శనివారం సోలార్ విద్యుత్ లైట్లను పంపిణీ చేశారు. అలాగే మండలంలో కొత్తగా మంజూరైన 387 మందికి పింఛన్లు మంజూరు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా పాల్గొన్నారు.


సోలార్ లైట్లను పంపిణీ చేస్తున్న పెద్దిరెడ్డి

మొక్కల పంపిణీ

పలమనేరు: పట్టణంలోని జీవిత బీమా సంస్థ ఉద్యోగులకు స్థానిక పలమనేరు ప్రకృతి నిర్వాహకుడు మల్లిచెట్ల దేవేంద్ర శనివారం పండ్ల మొక్కలను అందజేశారు. పట్టణంలో మొక్కలను పెంచి పచ్చటి పలమనేరుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎల్ఐసీ ఉద్యోగులు యుగంధర్, మూర్తి, కుమార్‌స్వామిరెడ్డి పాల్గొన్నారు.


మొక్కలతో ఎల్ఐసీ ఉద్యోగులు

పట్టణ సమస్యలపై జడ్జికి వినతి


జడ్జికి ఫిర్యాదు చేస్తున్న పీపీఎస్ నిర్వాహకులు

పలమనేరు: పట్టణంలోని పలు సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చొరవ చూపడం లేదని స్థానిక పీపీఎస్ (పలమనేరు పరిరక్షణ సమితి) నిర్వాహకులు శనివారం స్థానిక సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావును కలిసి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసి ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు.

లోక్ అదాలత్‌లో కేసుల సత్వర పరిష్కారం

పలమనేరు: కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి వేదిక అని పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక కోర్టులో న్యాయవాదులు, పారాలీగల్ వర్కర్లు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసులతో సమావేశాన్ని నిర్వహించారు. ఎలాంటి కేసులునైనా రాజీ చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. ప్రీలిటిగేషన్, చెక్‌బౌన్స్, జీవనాధారం, వేధింపులు, గృహహింస తదితర సివిల్, క్రిమినల్ కేసులను రాజీ చేసుకునేందుకు ఇది మంచి అవకాశమన్నారు. పట్టణంలోని ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో ఈనెల 9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

9న జాతీయ లోక్‌అదాలత్

పుంగనూరు: పట్టణంలోని కోర్టు ఆవరణలో ఈనెల 9న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్‌జడ్జి వాసుదేవరావు తెలిపారు. ఇందుకోసం ప్రీలోక్ అదాలత్‌ను ఈ నెల 8వ తేదీ వరకు నిర్వహిస్తామని చెప్పారు. ఇక్కడ పరిష్కారమయ్యే కేసులపై అప్పీల్ ఉండదన్నారు. దీని ద్వారా కక్షిదారులకు సమయం, నగదు ఆదా అవుతుందని, ఇరువురి మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ లోక్‌అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవాలని కోరారు.

గోవిందరాజస్వామికి విశేష పూజలు

పెద్దపంజాణి: శ్రావణ మాసం సందర్భంగా మండలంలోని దేవరగుట్టపై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీగోవిందరాజ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గోపూజ, గణపతి పూజ, మూలవిరాటుకు పాలాభిషేకం, విశేష హోమాలు చేశారు. మధ్యాహ్నం దేవర ఎద్దును గ్రామంలో ఊరేగించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి వీధి నాటకాల ప్రదర్శన ఆకట్టుకుంది.


గోవిందరాజస్వామి


గ్రామంలో ఊరేగిస్తున్న దేవర ఎద్దు

4 నుంచి విద్యుత్ సరఫరాకు అంతరాయం

పుంగనూరు: బెంగళూరు–చెన్నై ఎక్స్‌ప్రెస్ హై వే నిర్మాణ పనులు జరుగుతున్నందున ఈనెల 4 నుంచి 7వ తేదీ వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఈ రవి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. మహదేవమంగళంలో 220 కేవీ పనులు 1,2 విద్యుత్ లైన్లు, రోడ్డు క్రాసింగ్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఇందులో భాగంగా పుంగనూరులో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పుంగనూరు: మున్సిపాలిటీ పరిధిలోని వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. వలంటీర్ పోస్టులకు ఈ నెల 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించి, 11వ తేదీ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నా రు. 14వ తేదీ పోస్టింగ్‌లు ఇస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పలమనేరులో 17 ఖాళీలు

పలమనేరు: మున్సిపాలిటీ పరిధిలో ఖాళీగా ఉన్న 17 వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ అన్నారు. సంబంధిత వార్డులో స్థానికులుగా ఉండి 18 ఏళ్ల నుంచి 35 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

గుడుపల్లెలో ఐదు ఖాళీలు

గుడుపల్లె: మండలంలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు ఈనెల 6వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ తాజ్ మస్రూర్ తెలిపారు. చీకటిపల్లె, గుడుపల్లె, కొడతనపల్లె, కుప్పిగానిపల్లె, సంగనపల్లెలో ఖాళీలు ఉన్నట్లు చెప్పారు.

రామకుప్పంలో భారీ వర్షం

రామకుప్పం: మండలంలో శనివారం భారీ వర్షం కురిసింది. రామకుప్పం–రాజుపేట మార్గమధ్యలో రోడ్డుపై చెట్టు నేలకొరగడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. కాగా చెరువులకు భారీగా నీరు చేరింది.


రాజుపేటలో రోడ్డుపై కూలిన చెట్టు

శ్రీకృష్ణాష్టమి వేడుకలకు డీఎస్పీకి ఆహ్వానం

పలమనేరు: పట్టణంలోని బసవన్నకట్టవీధి బసవేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 6వ తేదీ జరిగే శ్రీకృష్ణాష్టమి వేడుకలకు హాజరుకావాలని స్థానిక ప్రభోత సేవాసమితి నిర్వాహకులు శనివారం డీఎస్పీ సుధాకర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించారు. ఇదే విధంగా మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్‌ను ఆహ్వానించామని సమితి నిర్వాహకులు భాస్కర్, జ్యోతి, రెడ్డెమ్మ తెలిపారు.

ఉపాధ్యాయుని మృతికి ఎంఈఓల నివాళి

సోమల: మండలంలోని బోనమంద ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బ్రహ్మం అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఎంఈఓలు శివరత్నమ్మ, శ్రీరాములు ఆయన స్వగ్రామానికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. అంత్యక్రియలకు ప్రభుత్వం తరుపున రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. యూటీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జీసీకే ప్రసాద్, సీపీఎస్ అధ్యక్షుడు రమణయ్య, ఇమ్రాన్, అస్లాం బాషా ఉన్నారు.


కుటుంబానికి నగదు అందజేస్తున్న ఎంఈఓలు

నేడు గద్దర్ సంస్మరణ సభ

పుంగనూరు: ప్రజా గాయకుడు గద్దర్ సంస్మరణ సభను ఆదివారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు దళిత నాయకులు మునస్వామి, శ్రీరాములు తెలిపారు. ముఖ్య అతిథులుగా చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు జింకా వెంకటాచలపతి, దళిత నేతలు పాతబోలు రెడ్డెప్ప, యమల సుదర్శనం, శివప్రసాద్ హాజరుకానున్నట్లు చెప్పారు.